# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 6 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 7-4 -2025 | వెల :



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# కమనీయం.. రమణీయం

- సతీ సమేతంగా భద్రాదికి తరలివచ్చిన సీఎం రేవంత్
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులు కొండ సురేఖ ,తుమ్మల ,పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్ట్ గా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, అభిషేకం చేశారు. తదుపరి

-మిగతా 2 లో






## త్వరలో 'ఒకే రాష్ట్రం- ఒకే ఆర్ఆర్బీ'

- వెల్లడించిన కేంద్ర ఆర్థిక శాఖ

న్యూఢిల్లీ ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
త్వరలోనే 'ఒకే రాష్ట్రం-ఒకే ఆర్ఆర్బీ' విధానాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అమలు చేయనుంది. సమర్థ నిర్వహణ, ఖర్చుల హేతుబద్ధీకరణ, 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్బీ)ల ఏకీకరణ కోసం ఈ ప్రణాళిక అమలు చేయనున్నట్టు తెలిపింది. ఏకీకరణకు సంబంధించి చాలావరకు పని పూర్తయ్యిందని, దీనికి సంబంధించి నాలుగో విడత

-మిగతా 2 లో



## అమెరికాలో నిరసన జ్వాలలు

- ట్రంప్, ఎలన్ మస్క్ తీరుకు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు
- టారిఫోన్మాదం, ఉద్యోగాల కుదింపుపై దేశమంతటా ర్యాలీలు
- 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో నిర్వహణ

వాషింగ్టన్ ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు

-మిగతా 2 లో



## దమ్ముంటే బీసీ బిల్లుపై మోడీని ఒప్పించాలి


- బండిసంజయ్‌కు మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దమ్ముంటే బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీని ఒప్పించాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కు పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. బండిసంజయ్ దిగజారి వ్యాఖ్యలు చేయడం మంచిపద్ధతి కాదని మండిపడ్డారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## పంబన్ వంతెన జాతికి అంకితం

- పారంభోత్సవ సభలో డిఎంకెపై ప్రధాని మోడీ విసుర్లు
- డిలిమిటేషన్‌పై ప్రజల భయాలను తొలగించండి : స్టాలిన్



రామేశ్వరం ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: తమిళనాడులో ప్రధాన భూభాగాన్ని రామేశ్వరం ద్వీపంతో కలుపుతూ నిర్మించిన పంబన్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మోడీ మాట్లాడుతూ తమిళనాడు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసిందంటూ చెప్పుకొచ్చారు. పనిలో పనిగా రాష్ట్ర ప్రభుత్వంపైనా, అధికార

-మిగతా 2 లో



## నేడు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

- ఖాళీ అయిన 8మంది ఎమ్మెల్సీ స్థానాల్లో కొత్త సభ్యులు

హైదరాబాద్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రం లో ఇటీవల శాసనమండలిలో ఖాళీ అయిన 8మంది ఎమ్మెల్సీ స్థానాల్లో కొత్త సభ్యులు ఎన్నికయ్యారు. వీరి లో ఎమ్మెల్యే కోటాలో ఐదుగురు, ఉపాధ్యాయ కోటాలో ఇద్దరు, గ్రాడ్యుయేట్ కోటాలో ఒకరు ఎమ్మెల్సీలుగా

-మిగతా 2 లో

## సిర్సనగండ్ల కు కదిలిన రామదండు

- సిర్సనగండ్ల వైపు శోభాయాత్రగా సాగిన శ్రీరామదండు
- "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగిన శిర్సనగండ్ల మార్గం
- రామభక్తులతో నిండిన ర్యాలీ - ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం
- హిందూ ఐక్యతకు ప్రతీకగా వెలిగిన రామదండు ర్యాలీ



మాడుగుల, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
శ్రీరాముని భక్తిలో పడి హిందూ ఐక్యతను చాటాలనే దృఢ సంకల్పంతో సాగిన శ్రీరామదండు ర్యాలీ శిర్సనగండ్ల దిశగా అంగరంగ వైభవంగా సాగింది. అర్కపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించిన అనంతరం, వేలాది మంది భక్తులు పాల్గొన్న ఈ ర్యాలీ హిందూ సంస్కృతీ సౌరభాన్ని వెదజల్లింది. శ్రీరామదండు శ్రీనివాస్ గౌడ్, సిర్సవాడ శ్రీనివాస్, నరేష్ దండు నేతృత్వంలో ప్రతీ ఏడాది పటిష్టంగా నిర్వహించే ఈ మహా ర్యాలీ, ఈ ఏడాది విశేషంగా ఆకట్టుకుంది. శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన యాత్ర, బ్రహ్మణపల్లి, ఇర్విన్ మార్గాలపై రెండు గంటల పాటు కొనసాగింది. చేతుల్లో కాషాయ జెండాలు

-మిగతా 2 లో

## వృద్ధి రేటులో 2వ స్థానంపై సిఎం హర్షం



అమరావతి ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశంలో అధిక వృద్ధి రేటు సాధించిన రాష్ట్రాల్లో ఎపి రెండో స్థానంలో నిలవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం 8.21 శాతం వృద్ధితో రెండో స్థానంలో నిలిచిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ గణాంక, పథకాల అమలు మంత్రిత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి

-మిగతా 2 లో

# సిర్సనగండ్ల కు కదిలిన రామదండు



(మొదటి తరువాయి)

పట్టుకుని, "జై శ్రీరామ్" నినాదాలతో ఊపుమీద ఊపుగా సాగిన ర్యాలీలో యువత శ్రీరాముని భక్తిగీతాలకు నృత్యాలతో ప్రాణం పోసింది. "ఇంటికొక బండి, బండికొక జెండా" అనే నినాదం తో ర్యాలీ స్ఫూర్తిదాయకంగా మారింది. దారి పొడవునా వేలాదిమంది ప్రజలు వీక్షించేందుకు ఎగబడిన దృశ్యం ముచ్చటే మిగిలింది. భక్తుల ఆకర్షణకు ప్రధాన కారణంగా మారిన అంశాల్లో – దాదాపు ఇరవై కిలోమీటర్ల పాటు కాషాయ జెండాల పంపిణీ, రామదండు స్టికర్లు, నీటి పాకెట్లు, పులిహోర ప్యాకెట్ల పంపిణీ ర్యాలీని సేవా కార్యక్రమంగా మలిచాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "హిందువులందరూ ఐక్యతగా మెలిగి, శ్రీరాముని సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నదే మా ధ్యేయం" అన్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రామదండు కార్యకర్తలు పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత బలాన్ని చేకూర్చింది. శ్రీరాముని భక్తితో నిండిన ఈ యాత్ర, హిందుత్వ వైభవానికి ప్రతీకగా నిలిచింది.

# కమనీయం... రమణీయం

(మొదటి తరువాయి)

ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఉదయం 9.45 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. స్వర్ణ సింహాసనంపై స్వామివారిని, అమ్మవారిని ఆసీనులను చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తరామదాసు చేయించిన నగలను వధూవరులకు ధరింపజేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీత ఉదయం 11.33 గంటలకు రామాలయానికి చేరుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పూజల తర్వాత సీఎం దంపతులు 11.45 గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ జీలకర్రబెల్లం సమయంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామయ్యకు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం సమీపించగానే వేద పండితులు ఉత్సవమూర్తుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మూడు సూత్రాలతో కన్నుల పండువగా మాంగళ్య ధారణ నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి తిలకించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. టీటీడీ తరఫున చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

### భారీగా తరలివచ్చిన భక్తజనం

సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రతను తాళలేక అవస్థలు పడ్డారు. కల్యాణ మండపానికి చేరుకునే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో భక్తులు ఇక్కట్ల పాలయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే సమయంలో గంటపాటు సామాన్య భక్తులకు స్వామి వారి దర్శనాన్ని నిలిపివేశారు. ఒక మహిళా ఎస్సై అత్యుత్సాహం ప్రదర్శించారు. నిఘా వర్గాల సిబ్బందిని సైతం వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడం గమనార్హం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీఎం రాకను చిత్రీకరించేందుకు ప్రయత్నించగా వారినీ ఆ ఎస్సై వెళ్లిపోవాలని హెచ్చరించారు. తమకు పాస్‌లు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదు. చివరిలో కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది.

### నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం

కల్యాణం అనంతరం ఒక్క రామయ్యకు మాత్రమే నిర్వహించే విలక్షణ ఉత్సవం మహాపట్టాభిషేకం. ఏటా శ్రీరామ నవమి మరుసటి రోజు జరిగే ఉత్సవాన్ని శ్రీరామ మహాపట్టాభిషేకంగా పేర్కొంటారు. ఇందులో భాగంగా శ్రీరాముడికి ఆభరణాలతో పాటు రాజదండం, రాజముద్రిక, ఛత్రం, శంఖు, చక్రాలు, కిరీటం ధరింపజేస్తారు. సోమవారం నిర్వహించే ఈ పట్టాభిషేకానికి భద్రాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# పంబన్ వంతెన జాతికి అంకితం

(మొదటి తరువాయి)

డిఎంకెపైనా ఆరోపణలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి మోడీ సూచించారు. తమిళ భాష కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకునే కొందరు నాయకులు తమ సంతకాలను తమిళంలో చేయకపోవడంపై ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం సంతకాలనైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రతిగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందిస్తూ 'ముందు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రజల్లో నెలకొన్న భయాలను పోగొట్టండి' అంటూ కౌంటర్ ఇచ్చారు.

పంబన్ వంతెన అత్యాధునిక ఇంజినీరింగ్ సాంకేతికతో నిర్మించారు. 110 ఏళ్ల క్రితం నాటి వంతెన స్థానంలో నిర్మించిన ఈ నూతన వంతెనకు 2019 మార్చి 1న శంకుస్థాపన చేశారు. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ నిర్మించిన ఈ వంతెన దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన కావడం విశేషం. దీని పొడవు 2.08 కిలోమీటర్లు. వంతెన ప్రారంభించిన కార్యక్రమంలోనే రామేశ్వరం–తాంబరం మధ్య నూతన రైలును కూడా మోడీ ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో తమిళనాడు –ఆంధ్రప్రదేశ్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారికి కూడా మోడీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మోడీతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తంగం తెన్నరసు పాల్గొన్నారు.

### దక్షిణాది రాష్ట్రాల హక్కులు కాలరాయొద్దు : స్టాలిన్

జనాభా నియంత్రణకు విశేష కృషి చేసిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ ద్వారా సీట్లు తగ్గించి మోసం చేయవద్దని ప్రధాని మోడీని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఉదగమండలం ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో ఆధునీకరణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ డిలిమిటేషన్ ప్రక్రియపై తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించాలన్నారు. జనాభాను విజయవంతంగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గకుండా చూడాలన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియపై పార్లమెంట్ సీట్లు తగ్గడంపై మాత్రమే కాకుండా, మా హక్కులు, భవిష్యత్ శ్రేయస్సు గురించి కూడా ఆందోళన కలిగిస్తుందని స్టాలిన్ తెలిపారు. రామేశ్వరంలో జరిగే కార్యక్రమానికి తాను హాజరు కాలేనని మోడీకి ముందుగానే తెలియజేసినట్లు వెల్లడించారు. దేశమంతటికి సామాజిక న్యాయం జరిగేలా డిఎంకె కృషి చేస్తోందని స్టాలిన్ తెలిపారు. డిఎంకె ఎంపీలు నియోజకవర్గం, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న చర్యలను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కాబట్టే, తమిళనాడుకు పార్లమెంట్ సీట్ల సంఖ్యను తగ్గించడానికి కుట్ర పన్నుతున్నారని స్టాలిన్ విమర్శించారు. ఈ 'డిలిమిటేషన్' కుట్రకు వ్యతిరేకంగా గళం విప్పిన తొలి రాష్ట్రం తమిళనాడేనని ఆయన పేర్కొన్నారు.

# త్వరలో 'ఒకే రాష్ట్రం– ఒకే ఆర్ఆర్‌బీ'

(మొదటి తరువాయి)

కార్యాచరణ త్వరలోనే చేపట్టనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు, యూపీలో 3, బీహార్, గుజరాత్, జమ్ముకశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో రెండేసి చొప్పున ఆర్ఆర్‌బీలు ఉన్నాయి. ఆర్థిక శాఖ రోడ్‌మ్యాప్ ప్రకారం వీటిలో 15 ఆర్ఆర్‌బీలను విలీనం చేస్తారు. ఇక తెలంగాణ విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ), తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మధ్య రాష్ట్ర విభజనకు సంబంధించిన ఆస్తులు, అప్పుల వివాదం ముగిసిందని అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆర్ఆర్‌బీల్లో 50 శాతం వాటా రిజర్వ్ బ్యాంక్ కలిగి ఉండగా, 35% సంబంధిత స్పాన్సర్డ్ బ్యాంక్‌లు, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు కలిగి ఉన్నాయి.

# దమ్ముంటే బీసీ బిల్లుపై మోడీని ఒప్పించాలి

(మొదటి తరువాయి)

ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారని విమర్శించారు. సొంత పార్టీ నేతలే సంజ య్ వైఖరిపై గుర్రుగా ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్రమంత్రి అన్న సంగతి మర్చిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేయవద్దని.. బాధ్యత గల కేంద్రమంత్రిగా వ్యవహరించాలని హితవు పలికారు. బండి సంజయ్ ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రబ్బరు స్టాంప్ సీఎంలా మారారని వ్యాఖ్యానించారు. క్యాబినెట్ విస్తరణ ఏఐసీసీ చేతిలో ఉండటమేంటని, సచివాలయం నుంచి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రివ్యూ చేయడమేంటని ప్రశ్నించారు.

# అమెరికాలో నిరసన జ్వాలలు

(మొదటి తరువాయి)

పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు. 'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

### ట్రంప్ నిర్ణయాలపై ఆగ్రహం

యూఎస్‌లోని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై ఆందోళనకారులు నిరసనలు చేశారు. ఇందులో ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌లో భారీ తొలగింపులు, అబార్షన్ ఆంక్షలు, ట్రేడ్ టారిఫ్‌లు, ప్రజాసేవలను నిలిపివేయటం వంటివి ఉన్నాయి. యూఎస్‌లోని యాంకరేజ్ నుంచి అట్లాంట వరకు.. ప్రదర్శనకారులు ట్రంప్ పాలనలో పెరుగుతున్న నిరంకుశత్వం, పడిపోతున్న జీవన ప్రమాణాల గురించి హెచ్చరించే సంకేతాలను ప్రదర్శించారు. "ఈ దారుణమైన పాలన ప్రపంచవ్యాప్తంగా మన మిత్రదేశాలను కోల్పోయేలా చేస్తున్నది. ఇక్కడ స్వదేశంలోని ప్రజలకూ హాని కలిగిస్తోంది" అని నిరసనకారుడు డయాన్ కోలిఫ్రాత్ (64) అన్నారు. ఆయన న్యూహాంప్‌షైర్ నుంచి 100 మందితో కలిసి వాషింగ్టన్‌లో నిరసన తెలియజేసేందుకు రావటం గమనార్హం.

# నేడు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

(మొదటి తరువాయి)

ఎన్నికయ్యారు. సోమవారం ఉదయం మండలి ఆవరణలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే కోటా కాంగ్రెస్ సభ్యులు అద్దంకి దయాకర్, విజయశాంతి, కేతావత్ శంకర్‌నాయక్, సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కొమురయ్య, శ్రీపాల్‌రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు. బీఆర్ఎస్ సభ్యుడు దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు మండలి అధికారులు వెల్లడించారు.

# వృద్ధి రేటులో 2వ స్థానంపై సిఎం హర్షం

(మొదటి తరువాయి)




రాష్ట్రాల వృద్ధి రేటుకు సంబంధించిన నివేదిక విడుదల చేసిందన్నారు. ఈ నివేదికలో తమిళనాడు 9.69 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని, రాష్ట్రం 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన దాని కంటే 2.02 శాతం అధికంగా 8.21 శాతం వృద్ధి నమోదు చేసిందని వెల్లడించారు. దీంతో 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్' అంటూ ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగానే రాష్ట్రం కష్టాల నుంచి వృద్ధి స్థితికి చేరుకుందని చెప్పారు. ఈ పురోగతి వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో ప్రగతితోపాటు, ఐటి, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించడంతో సాధ్యమైందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రజల సమిష్టి విజయమని చెప్పారు. ఉజ్వల భవిష్యత్తు నిర్మాణాన్ని ఇదే విధంగా భవిష్యత్తులోనూ కొనసాగిద్దామన్నారు.

## తెలుగు పంచాంగం 7/4/2025,సోమవారం



సూర్యోదయం&సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:09
సూర్యాస్తమయం: సాయంత్రం 6:27
తిథి
శుక్ల పక్ష దశమి: ఏప్రిల్ 6 సాయంత్రం 7:23 నుండి
శుక్ల పక్ష ఏకాదశి: ఏప్రిల్ 7 సాయంత్రం 7:03 నుండి ఏప్రిల్ 8 సాయంత్రం 6:35 వరకు
నక్షత్రం
ఆశ్లేష: ఉదయం 6:24 వరకు
మఖ: ఉదయం 6:24 నుండి ఏప్రిల్ 8 ఉదయం 7:07 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు)
రాహుకాలం: ఉదయం 7:42 నుండి 9:15 వరకు
యమగండం: ఉదయం 10:47 నుండి 12:20 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 7:47 నుండి 8:35 వరకు
మధ్యాహ్నం 12:52 నుండి 1:41 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 2:08 నుండి 3:45 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:43 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 2:08 నుండి 3:45 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:32 నుండి 5:20 వరకు

# కళ్యాణం కమనీయం





**కడ్తాల్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో శ్రీ మైసమ్మ దేవత శివరామాలయాల్లో కొలువైయున్న శ్రీ కోదండరామ చంద్రస్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల శ్రీరామ నామ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామ నవమిని పురస్కరించుకుని నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవం వేద పండితుల మంతతోచ్చరణల మధ్య, భక్తజనుల శ్రీరామనామ జపం మధ్య అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివాలయ రామాలయాల్లో కళ్యాణోత్సవం కోసం ఏర్పాటు చేసిన మండప వేదిక, చలువ పందిళ్లు, పచ్చటి మామిడి తోరణాలతో, తమల, పత్ర పుష్పాలతో చూడముచ్చటగా రమణీయంగా ఆలయాన్ని అలంకరించారు. కళ్యాణోత్స వానికై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖవారు పంపించిన ముత్యాల తలంబ్రాలకు, పట్టు వస్త్రాలకు మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్టు ఛైర్మన్ శిరోలిపంతు నాయక్, ఈఓ స్నేహలత,



ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను మైసమ్మ ఆలయం నుంచి రామాలయం వరకు ఊరేగిం పుగా బ్యాండ్ మేళాలు, మంగళ వాయిద్యాల చప్పుళ్ల నడుమ రామాలయంలోని కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి ని పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. సీతారాముల కల్యాణ వేడుకలకు ముఖ్య అతిథులు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు మురళీధరశర్మ, భానుప్రకాష్ శర్మ, నాగేంద్రశర్మ. సంతోష్, పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ సీతారామచం ద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను భక్త జనుల శ్రీరామ నామ జపం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు వేలాది సంఖ్యలో హాజరై శ్రీ సీతారామ చంద్రస్వాముల కళ్యాణ వేడుకను తిలకించారు. కళ్యా ణోత్సవ వేడుకలకు హాజరైన జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, ఉప్పల వెంకటేష్, తహసిల్దార్ జ్యోతి, అరుణ్, రామావత్ భాస్కర్, మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, గుర్రం కేశవులు, రవికాంత్ గౌడ్, బిక్యానాయక్, గుడురు శ్రీనివాస్ రెడ్డి, జోహార్ లాల్, బిచ్చనాయక్, కండె సాయి, పాండునాయక్, భక్తులకు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండల కేంద్రంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**బీబీనగర్,ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీబీనగర్ కేంద్రంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళల్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, జయ పెల్లి మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు, ఆంజనేయులు గౌడ్, ప్రవీణ్ గౌడ్, మహేష్ గౌడ్ లాలయ్య గౌడ్, రాళ్ల బండి వెంకటేష్ పంజాల శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్ ,పుట్ట పకీర శరత్, రాళ్ల బండి నర్సింగ్, ఆలయ గౌరవ అధ్యక్షులు సన్నీపోయిన ప్రసాద్, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు మంచాల నరహరి, పిసరి శ్రీనివాస్ రెడ్డి, గోదా శ్రీశైలం, జూపల్లి లింగారెడ్డి,గ్రామ ప్రముఖులు, పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల కేంద్రంలో జరిగే 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ**



**మోటకొండూర్,ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుపడ్డ నిందితులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో పక్కా సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు.శనివారం అర్ధరాత్రి ఒక వ్యక్తి ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా, అందులో పేకాట (జూదం) ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని,పోలీస్ స్టేషన్ కు తరలించారు పేకాటలో పట్టుబడిన నిందితులు క్రాంతి,సుమంత్,వంశీకృష్ణ,సత్య నారాయణ,పరుచూరి శ్రీను,విక్రమ్ అలియాస్ విక్కీ లపై కేసు నమోదు చేశారు వారి నుంచి రూ.96250/- లు, ఆరు మొబైల్ ఫోన్లు,పేకాట ముక్కలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు. పట్టణంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, జూదంలో ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం పాల్గొన్న ఎమ్మెల్యే దానం,మామిడి నర్సింగరావు,కాటూరి రమేష్...





**ఫిలింనగర్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ డివిజన్లోని వివిధ బస్తీలలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలలో ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, ఖైరతాబాద్ జూబ్లీ హిల్స్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు, జూబ్లీ హిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్ డివిజన్ లో వివిధ బస్తీలో నందు శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజు, గంటి నాగేష్ సాగర్, అబ్దుల్ గనీ, దయ్యాల దాసు, బోయ సాయిలు, బోదాసు నాగార్జున, గుంజ ఆంజనేయులు,కావాలి కృష్ణ, చేతన్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్పేట్ లో అట్టహాసంగా శ్రీరామ నవమి ఉత్సవాలు

**-పాల్గొన్న వి.హనుమంతరావు...**



**అంబర్పేట్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీరామనవమి సందర్భంగా అంబర్పేట్ నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణ మండపాలలో మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ వి.హనుమంతరావు , అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి, టిపిసిసి సెక్రటరీ శంబుల శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## తేలిక పాటి వర్షానికి రాకపోకలకు ఇబ్బంది గా మారిన రోడ్డు



**కల్వకుర్తి, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో ఎల్లికల్ రోడ్డు కి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న మురికి కాలువ సమస్యతో రోడ్డు దెబ్బతిని ఇబ్బందులు తలెత్తుతున్నాయి.పట్టణంలో ఎన్ని రోడ్లు నిర్మించినా,ఎల్లీకల్ రోడ్డుకు ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది దీంతో రోడ్డు సరిగ్గా లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తేలిక పాటి వర్షాలకు రోడ్లు దెబ్బతిని, మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాహనదారులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయకుండా, శాశ్వత పరిష్కారం ఉండేలా నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..

## మల్లికార్జున నగర్ లో ప్రముఖ సంఘ సేవకుడు బోనం వీరబాబు ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ ...

**– ప్రారంభించిన అంబర్ పేట ఇన్స్పెక్టర్ డి. అశోక్**





**అంబర్పేట్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీరామ నవమిని పురస్కరించుకొని బాగ్ అంబర్ పేట డివిజన్ మల్లికార్జున నగర్ లో ప్రముఖ సంఘ సేవకుడు బోనం వీరబాబు ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా వీరబాబు కుటుంబ సభ్యులు ఈ పానకాన్ని పంపిణీ చేస్తున్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ డి. అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై పానకం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వీరబాబు కుటుంబ సభ్యులు శ్రీరామనవమిని పురస్కరించుకొని భక్తులకు పానకాన్ని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోనం ప్రసాద్, క్రాంతి కృష్ణ, బుక్క రాజశేఖర్, అనిల్, మహమ్మద్ సమీ, సంతోష్,, హరి, బోనం వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసింగారం లో బర్డ్ ఫ్లూ తో వేల సంఖ్యలో కోళ్ల మృత్యువాత...

**రంగారెడ్డి, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా బాట సింగారంలోని పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ సోకడంతో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. ఆ కోళ్లను పరిశీలించిన అధికారులు శాంపిల్స్‌ని భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఏడీ) కు పంపించారు. ఆ కోళ్లకు హెచ్5ఎన్1 వైరస్ సోకిందని సైంటిస్టులు ధ్రువీకరించారు. దీంతో సదరు పౌల్ట్రీ ఫామ్?లోని దాదాపు 10 వేల కోళ్లను చంపేసి జేసీబీ సాయంతో పూడ్చిపెట్టారు. ఆ ఫామ్?ను సీజ్ చేయడంతోపాటు అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో కోళ్లు, గుడ్లు అమ్మకుండా నిషేధం విధించారు. దాదాపు10 కిలోమీటర్ల పరిధిలోని పౌల్ట్రీ ఫారాలను అధికారులు సందర్శించి బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు చేపట్టారు. బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయిన పౌల్ట్రీ ఫామ్?లను అధికారులు గుర్తించి ఫ్లూ సోకిన కోళ్లను చంపి పూడ్చిపెడతారు. షెడ్?ను శానిటైజ్ చేయడంతో పాటు హైపో క్లోరైడ్ తో క్లోరినేషన్ చేసి, మూసివేసి సీజ్ చేస్తారు. కిలోమీటర్? రేడియస్?లో ఫ్లూ నివారణ చర్యలు చేపడతారు. మూడు నెలల వరకు సదరు ఫామ్?ను క్లోజ్ చేస్తారు. ఆ తరువాత డాక్టర్లు అధికారులు ఫ్లూ లేదని నిర్ధారించిన తరువాతే తిరిగి పౌల్ట్రీని తెరిచేందుకు అనుమతిస్తారు. చనిపోయిన కోళ్లకు ఒక్కో దానికి రూ.130 చొప్పున పరిహారం కూడా అందిస్తారు. ఈ పరిహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున భరిస్తాయి.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యాచారం,ఏప్రిల్ 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో జెండా ఎగరవేసిన బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ , ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజి ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష హాజరయ్యారు ఈసందర్భంగా మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల బాద్యులు తదితరులు పాల్గొన్నారు .

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేవీయన్ రెడ్డి దంపతులు మరియు కొండల్ రెడ్డి దంపతులు



**వంగూర్ ఏప్రిల్ 06( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండల పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల కొండల్ రెడ్డి దంపతులు కొండారెడ్డిపల్లి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**మాడుగుల, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ కార్యవర్గ సభ్యులు గౌనీ మల్లేష్, సీనియర్ నాయకులు రావిరాళ్ల మహాదేవ్ శర్మ, జక్కుల జంగయ్య యాదవ్, మండల బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు ఎర్కలి కాటం, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్, ఈరమల్ల శ్రీను, మండల మాజీ బీజేవైఎం అధ్యక్షులు గౌనీ చంద్రశేఖర్, మండల ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మే బీరయ్య, బెల్లంకొండ కృష్ణ, వరికుప్పల రామకృష్ణ, బూత్ స్థాయి అధ్యక్షులు అన్నేపాక కృష్ణ, కేశమోని కృష్ణ, ఎమ్మే శేఖర్, ఎమ్మే కృష్ణ, మెట్టు పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# విత్తనం రైతు ప్రాథమిక హక్కు






**- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.**
**- మూడు రోజుల పాటు ఘనంగా సాగిన విత్తనాల పండుగ.**
**- ముగింపు వేడుకల్లో పాల్గొన్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి.**
**- పదికి పైగా రాష్ట్రాల రైతులు స్వతహాగా తయారు చేసుకున్న మూల విత్తనాలను పరిశీలించిన కమిషన్**
**- మల్టీనేషనల్ విత్తన కంపెనీల చేతుల్లోకి విత్తనం పోయాకే.. మొదలైన రైతు ఆత్మహత్యలు**
**- పూర్వకాలపు పద్ధతుల్లో రైతులు విత్తనాలను తయారుచేసుకుంటే మంచిది.. లేదంటే దేశ ఆహార భద్రతకే ప్రమాదం.**
**- భూసారం కూడా తగ్గకుండా చర్యలు చేపట్టాలి.**

**కడ్తాల్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలం, అల్మాస్ పల్లి గ్రామంలో విత్తనాల పండుగ మూడు రోజుల పాటు ఘనంగా సాగింది. చివరి రోజు విత్తనాల పండుగ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి హాజరయ్యారు. గ్రీన్ రెవల్యూషన్ మరియు భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ ఆధ్వర్యంలో విత్తనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు రోజులపాటు జరిగిన విత్తనాల పండుగ వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన రైతులు హాజరై వారు తయారు చేసిన విత్తనాలను స్టాల్స్ లో ప్రదర్శించారు. దాదాపు 30 కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేసి రైతులు స్వతహాగా తయారు చేసుకున్న మూల విత్తనాలను వాటి ప్రాముఖ్యతను వివరించారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా లోని రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులు కూడా ఈ విత్తనాల పండుగలో పాల్గొన్నారు. విత్తనాల పండుగ వేడుకలో పాల్గొన్న రైతు కమిషన్ కోదండరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విత్తనం రైతు ప్రాథమిక హక్కుని, కానీ గత మూడు దశాబ్దాలుగా అది మల్టీ నేషనల్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిందన్నారు. ఫలితంగానే రైతు ఆత్మహత్యలు మొదలయ్యాని గుర్తుచేశారు. విత్తనం రైతు హక్కు అనేది నినాదం కాదని, అది రైతు జీవన విధానానికి మార్గదర్శకమన్నారు. ఒకప్పుడు రైతు తాను పండించిన పంటలో నుంచే విత్తనం పెంచుకొని భద్రపరిచి మళ్లీ వచ్చే పంటకు వాడుకునే వాడని, అంతటి ప్రాధాన్యత ఉన్న విత్తనం నేడు క్రమంగా రైతు చేతిలో నుంచి బయటకు పోయిందన్నారు. విత్తనం రైతు చేతుల్లో లేకపోతే దేశానికి ఆహార భద్రతే లేకుండా పోవచ్చన్నారు. మళ్లీ రైతులు చేతులకి విత్తనం రావాలని, రైతులు ప్రకృతి సాగు వైపు దృష్టిపెట్టాలని కోరారు. విత్తనాల పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన దొంతి నరసింహారెడ్డి అభినందించారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. ఇక భూసారం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతు పై ఉందన్నారు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి. పెస్టిసైడ్ చల్లడం తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాలన్నారు. భూసారం తగ్గడం వల్ల పంట దిగుబడి పడిపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేశారు. మన పూర్వికులు చేసిన పద్ధతుల్లో మళ్లీ పంటల సాగు చేయాలనీ సూచించారు. పురుగుమందులు ఎరువుల వాడకం తగ్గిస్తే మంచిదన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రైతులు వారు తయారుచేసుకున్న విత్తన స్టాల్స్ ను పరిశీలించారు.

# శ్రీరాముని దీవెనలు సర్వత్ర వ్యాపించాలి





**–ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**హైదరాబాద్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ సీతారాముల కల్యాణోత్సవాల సందర్భంగా ప్రజలందరిపైనా శ్రీరాముని దీవెనలు ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పిలుపునిచ్చారు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముని జీవితం సకల గుణ సంపన్నతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని వీడని రాముడు, అబద్ధం ఆడని ఆదర్శవంతుడని పేర్కొన్నారు. ప్రజారంజక పాలకుడిగా శ్రీరాముని జీవితం తరతరాలకూ మార్గదర్శకమని కొనియాడారు. శ్రీరాముని దీవెనలతో దేశ ప్రజలు శాంతి, సౌభాగ్యంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర సందర్భంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త తన కుటుంబ సభ్యులతో కలిసి పలు ప్రాంతాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా బండ్లగూడ రామాలయం, మరేపల్లీ గ్రామం, సాయి బాబా దేవాలయం (జైపూరీ కాలనీ, బండ్లగూడ), ఓల్డ్ మలక్‌పేట్ వైశ్య భవన్, నాగోల్ కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, ఇంద్రప్రాస్త ఎంక్లేవ్ (బండ్లగూడ), హౌసింగ్ బోర్డు కాలనీ, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల (నాగోల్ గ్రామం) వంటి అనేక ప్రదేశాల్లో నిర్వహించిన సీతారామ కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల స్వప్న, సాయి కిరణ్, శార్వరి వంటి కుటుంబ సభ్యులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మికతతో నిండి, భక్తిమయంగా జరిగింది.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# అన్నప్రసాద వితరణ

**51 వేల రూపాయల చెక్కును అందజేసిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్**



**యాచారం,ఏప్రిల్ 06( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నల్లవెల్లి శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతారామచంద్రస్వామి కొండపైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం కోసం యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ 51000/- ల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ డైరెక్టర్లు, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య, బోధనం పల్లి బుచ్చిరెడ్డి, ఎమ్మె అయిలయ్య, కాసాని సత్యనారాయణ, పొన్నగంటి మోహన్, కాసాని రవి, గొరిగే హరికిషన్, వరికుప్పల వెంకటేష్, రత్నాల జంగయ్య, గోవింద్ రెడ్డి, నల్లవెల్లి మాల్, మాల్ మార్కెట్, కిషన్ పల్లి, తమ్మలోని గూడ గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**వెల్దండ,ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవం అందోజు శిరీష శ్రీనివాసచారి, కాసోజు రుక్మిణి బ్రహ్మచారి భజన మండలి కనుకచారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణానికి మాధుర్యం చేకూర్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, తిరుమల రావు, వెంకటేశ్వర్లు, వెంకటరమలమ్మ, రమేష్, జగన్, అల్లంపల్లి కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, సత్తూరి ప్రసాద్, ఉప్పు యాదగిరి తదితర గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనువిందుగా సీతారాముల కల్యాణం



**ఎల్బీనగర్,ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

శ్రీరామనవమి సందర్భంగా వనస్థలిపురం వనస్థిల్ హిల్ కాలనీ లో రామాలయ మందిరంలో సీతా రామకల్యాణం ఘనంగా నిర్వహించారు . వనస్థలిపురం డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు రవికుమార్ గుప్తా పుస్త, మట్టేలు, తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించారు. సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సీతారామ కళ్యాణ మహోత్సవానికి కాలని వాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్యోన్య జీవితానికి ఆదర్శం "సీతారాములు"

**పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి-శారద రెడ్డి దంపతులు**



**వనపర్తి,ఏప్రిల్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి.. తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి కళ్యాణం చేయించారు.మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలాగే వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .







**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని సీతా రామ చంద్ర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని కృపకటాక్షాలు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.

# జన్మదిన శుభాకాంక్షలు నవీన్ – కేసీఆర్

-జన్మదిన సందర్భంగా కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

-ఎమ్మెల్సీగా నీగెలుపు నాకెంతో సంతృప్తినిచ్చింది కేసీఆర్






**షాద్ నగర్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జన్మదిన శుభాకాంక్షలు నవీన్ అంటూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆప్యాయంగా పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ యొక్క ఆశీస్సులను తీసుకున్నారు ఈ సందర్భంగా కేసీఆర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ఎమ్మెల్సిగా నీగెలుపు నాకు ఎంతో ఆనందాన్ని సంతృప్తని ఇచ్చిందని,రానున్న రోజుల్లో రాజకీయాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నా ఆశీస్సులు ఎల్లపుడు ఉంటాయని ఆశీర్వదించారు.

# మల్లికార్జున నగర్ లో ప్రముఖ సంఘ సేవకుడు బోనం వీరబాబు ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ ...

– పాల్గొన్న ఉప్పు సత్యనారాయణ






**బాగ్ అంబర్పేట్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

శ్రీరామ నవమిని పురస్కరించుకొని బాగ్ అంబర్ పేట డివిజన్ మల్లికార్జున నగర్ లో ప్రముఖ సంఘ సేవకుడు బోనం వీరబాబు ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా వీరబాబు కుటుంబ సభ్యులు ఈ పానకాన్ని పంపిణీ చేస్తున్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ డి. అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై పానకం పంపిణీ ప్రారంభించిన తర్వాత కార్యక్రమంలో ఉప్పు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనం వీరబాబు శ్రీరామనవమిని పురస్కరించుకొని భక్తులకు పానకాన్ని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. తన సొంత ఖర్చులతో బోనం వీరబాబు గత 30 సంవత్సరాలుగా శ్రీరామనవమి పండుగ పర్వదినం సందర్భంగా పానకం పంపిణీని చేస్తూ మల్లికార్జున్ నగర్ వాసులకే కాకుండా ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న వారందరికీ పానకం పంపిణీ చేయడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనం ప్రసాద్, కాంతి కృష్ణ, బుక్క రాజశేఖర్, అనిల్, మహమ్మద్ సమీ, సంతోష్,, హరి, బోనం వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా శ్రీరామ కళ్యాణోత్సవం





**కొత్తపేట, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్ప్రెస్**

: జై శ్రీరామ్ సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. భక్తిశ్రద్ధలతో శ్రీరాముని నామస్మరణలు మారుమోగిన ఈ వేడుకలో, దివ్య కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు స్థానికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. సీతారాముల కల్యాణం సందర్భంగా భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయం ప్రాంగణాన్ని మార్మోగించారు. మంగళవాయిద్యాల గర్జన, కళ్యాణ గీతాల మాధుర్యంతో భక్తుల హృదయాలు నిండిపోయాయి. ఆధ్యాత్మికత, ఉత్సాహం సమపాళ్లలో కలిసి కొత్తపేటలో ఒక విశిష్ట శోభను సృష్టించాయి. కళ్యాణోత్సవం అనంతరం, జై శ్రీరామ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందలాది మంది భక్తులు ప్రసాదంగా పంచిన అన్నాన్ని స్వీకరించి ధర్మసంకల్పంతో తమ విశ్వాసాన్ని చాటారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. "ఇలాంటి భక్తిపూర్వక కార్యక్రమాలు సమాజానికి మానసిక శాంతిని ప్రసాదిస్తాయి," అని వ్యాఖ్యానిస్తూ, ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన జై శ్రీరామ్ సమితికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సిరిసనగండ్ల సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులును, మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్

# షాద్ నగర్ పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామ నవమి





-సర్వాంగ సుందరంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన ఆలయ కమిటీ
-కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం
-కళ్యాణోత్సవం లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-సీతారాముల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్
-వేడుకలో పాల్గొన్న నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ముదిరాజ్, నాగర్ కుంట నవీన్ రెడ్డి
-యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృత మస్తకాంజలిం బాష్పవారి పరిపూర్ణ లోచనం మారుతిం నమద రాక్షసాంతకం

**షాద్ నగర్,ఏప్రిల్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆదర్శప్రాయం శ్రీరాముని వ్యక్తిత్వం,రామాయణం కేవలం ఒక కథ కాదు అది జీవన సారం కుటుంబ వ్యవస్థను ప్రతిబింబించే ఓ మహాకావ్యం శ్రీరామునిది ఒకే మాట ఒకే బాణం, ఏకపత్నీ వ్రతం వేయికళ్లతో ఎదురుచూసే శ్రీ సీతారాముల కల్యాణం షాద్ నగర్ పట్టణంలోని జనపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కనులపండుగగా జరిగింది . అందుకు వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని పలు కాలనీలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. తద్వారా పట్టణంలోని పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కల్యాణ ఘట్టం జరిగిన ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అభిజిత్? నగ్నమందు శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది . ఈ అభిజిత్? నగ్నమందే జీలకర్ర బెల్లాన్ని సీతారాముల తలపై పెడతారు. కమనీయంగా సాగే కల్యాణ వేడుకకు ప్రతి ఏటా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ప్రభుత్వం అందించడం ఆనవాయితీ . ఈసారి షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ రాములవారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా చలువ పందిళ్లు, ఫ్యాన్లు, కూలర్లు, అందుబాటులో ఉంచారు. సుమారు 20 మంది పోలీసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసింది. శ్రీరామ సీత కళ్యాణోత్సవం భారీ సంఖ్యలో పాల్గని శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని తిలకించిన పట్టణ ప్రముఖులు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర కుంట నవీన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్,బీజేపీ నాయకులు అందె బాబాయ్య ముదిరాజ్, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, చల్ల శ్రీకాంత్ రెడ్డి,మరియు ఆలయ కమిటీ సభ్యులు అదేవిధంగా షాద్నగర్- జానంపేట పట్టణానికి చెందిన పుర ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీత రాముల మహోత్సవంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దంపతులు

-లోక కళ్యాణం కోసమే సీతారాముల కళ్యాణం
...నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..


**షాద్ నగర్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీరామనవమిని పురస్కరించుకొని షాద్‌నగర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు మాచల మురళి, విష్ణుమూర్తి, బాల బ్రహ్మచారి శేఖర్, సాయి కృష్ణ, నారాయణ, భిక్షపతి ఆధ్వర్యంలో శ్రద్ధగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, తన సతీమణితో కలిసి హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళ్యాణోత్సవాన్ని తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం అనేది కేవలం దేవతల వివాహ



మహోత్సవం మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో, సంప్రదాయాల్లో ఒక గొప్ప అధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక. ధర్మ మార్గం, నిజాయితీ జీవితం, దాంపత్య పవిత్రత వంటి విలువలు ఇందులో బోధించబడతాయి. ఇంటినుంచి ప్రారంభమయ్యే మంచి మార్గం, కుటుంబం ద్వారా సమాజానికి ధర్మ స్థిరత్వం ఏర్పడుతుంది. రాముడు, సీతమ్మల జీవితం మనకు ఎన్నో బోధలు ఇస్తుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరగాలి. రామాయణం మనకు జీవితానికి దిక్సూచి."ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరగాలి. నేటి తరాలు దేవతల కథల్లో ఉన్న జీవన పాఠాలను అవగతం చేసుకోవాలి. సమాజం ముందుకు పోవాలంటే ధర్మ మార్గాన నడవాల్సిందే. మనకు దిక్సూచి లాంటి పాత్రను ఈ రామాయణం పోషిస్తోంది. ఈ భక్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దేవస్థానం కమిటీకి, సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆశిస్తున్నాను."ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్, ప్రశాంత్, భూషణ్, నర్సింహ, వంశీ, రుషికేష్ తదితరులు పాల్గొని సేవలు అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని తిలకించారు.

# ఆది పురుషుని కళ్యాణం ఆచరణలో రాముని అడుగుజాడలు వెంబడిద్దాం

శ్రీరామనవమి రోజున భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆది పురుషుని కళ్యాణోత్సవం మానవ సమాజానికి గొప్ప సందేశాన్ని అందించింది. రాముని నమ్మకం, భక్తి, నియమశీలత, జీవన విధానం అన్నింటినీ కలగలిపిన ఈ ఉత్సవం, అట్టహాసంగా సాగిన భజనలు, కోలాటాలు, తలంబ్రాల వేడుకలు, అన్నదానం అన్నీ కలిసి ఒక ఆధ్యాత్మిక పండుగను తలపించాయి. అరచేతిలో ఆరగించిన భోజనాలు, పసిడి తాలూకు తాలమేళాలతో చేసిన భక్తి గీతాలు, కుటుంబ సమేతంగా పాల్గొన్న మహిళలు, పురుషులు – అన్నీ కలసి 'రామనామమే పరమాత్మ' అన్న మాటకు నూరేళ్ళ ప్రాణం పోశాయి.
అయితే, ఈ వేడుకల వెనుక దాగున్న అసలైన సందేశం ఏమిటి?
కేవలం పండుగ జరుపుకోవడమే మన లక్ష్యమా? లేక ఆది పురుషుడైన రాముని నీతిని, ఆచరణను మన జీవితాల్లో నిలిపే ప్రయత్నమా?
రాముడు ఆచరించిన నిజాయితీ, ఒక మాట – ఒక భార్య –ఒక బాణం అన్న జీవన తత్త్వం, భరతుడి త్యాగం, శత్రుఘ్నుని సేవా తత్పరత, హనుమంతుని విశ్వసనీయత, సీతాదేవి సహనశీలత ం ఇవన్నీ రామాయణంలోని జీవన మంత్రాలే. ఇవి కేవలం కథల్లో చదవాల్సినవే కాదు, జీవితంలో ఆచరించాల్సినవే. ఇప్పటి సమాజాన్ని పరిశీలిస్తే,



ఈ విలువలు గల్లంతయ్యాయి. తండ్రి మాట వినే కొడుకులు, త్యాగానికి సిద్ధపడే భార్యలు, అన్నదమ్ముల మధ్య అనుబంధాలు, స్నేహితుల మధ్య విశ్వాసం – ఇవన్నీ నేటి రామనవమి ఉత్సవాల్లో కనిపించినా, నిజ జీవితాల్లో మాత్రం కనిపించకపోవడం బాధాకరం. రాముడిని పూజించడమే కాదు, ఆయనలా జీవించడమే అసలైన భక్తి. నేడు సమాజంలో పరస్త్రీ వ్యామోహం, ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య కలహాలు, దుర్నీతికి దారితీసే అధికార వ్యామోహం వంటి రావణాసురుడి లక్షణాలే పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి రామనవమి మనల్ని ప్రశ్నించాలి "నువ్వు రాముడిని పాటిస్తున్నావా? లేక రామనవమిని ఒక పండుగగా జరుపుకుంటున్నావా?" ప్రతి ఏడాది ఆది పురుషుని కళ్యాణాన్ని అట్టహాసంగా జరుపుకోవచ్చు. కానీ ఆ వేడుక రాముని విలువలను గుర్తుచేసే సాధనగా మారాలి. ప్రతి ఒక్కరూ ఒక్క అడుగు ముందుకేసి, తన జీవితాన్ని రాముని ఆచరణలకు దగ్గర చేసే ప్రయత్నం చేస్తే ఆరు నెలల్లో రామరాజ్యం నిర్మాణం సాధ్యం. భక్తి అనేది మంత్రం కాదు, మానవత్వంగా మలచుకునే పునాది. ఈ పునాదిపై మనం వ్యక్తిగతంగా, సామూహికంగా నిర్మించే సమాజమే రాముని నిజమైన ఆలయం. ఈ ఆలయంలో దేవుడు రాముడు కాదు – మనమే. ఎందుకంటే ప్రతి రాముని లక్షణాన్ని ప్రతి మనిషిలో పొందుపరచగలిగితే, ఈ భూమే అయోధ్యవలె శాంతిమయంగా మారుతుంది. ఈ ఏడాది రామనవమి వేడుకలు చూసి రావణుడు నేనే ధన్యుడనని భావించాలి. ఎందుకంటే రామభక్తుల భక్తిశ్రద్ధలు, సామూహిక ప్రవర్తన, జీవనశైలి చూస్తే సైతం రాక్షసత్వం తలదించుకుంటుంది. ఇక మన పని ఈ విలువలను ఆచరణలో పెట్టడమే. అప్పుడే రాముడిని పూజించిన సార్థకత. రాముడిని చూసే సమాజాన్ని కాకుండా, రాముడిగా మలచుకునే సమాజాన్ని నిర్మిద్దాం. అదే నిజమైన రామనవమి వేడుకకు అంకితంగా నిలవగల మార్గం.

వ్యాసకర్త
గంగవరం రామకృష్ణారెడ్డి



# సీపీఐ (ఏం) నాయకుడు యర్రా మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం...



**ఖమ్మం, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సీపీఐ (ఏం) సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తమిళనాడులోని మధురైలో జరుగుతున్న పార్టీ సమావేశాలకు హాజరైన సందర్భంగా శ్రీకాంత్ గుండెపోటుకు గురై అకాల మృత్యువుకు లోనయ్యారని తెలిసి ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. సీపీఎం ఖమ్మం నగర శాఖ కార్యదర్శిగా, కార్మిక నాయకుడిగా పేదలు, బడుగు బలహీన వర్గాలు,కార్మికుల పక్షాన శ్రీకాంత్ ఎన్నో ఉద్యమాలు చేశారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.తనకు శ్రీకాంత్ సన్నిహిత మిత్రుడని, నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక కట్టుబడి ఉన్న మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత నాయకుడు శ్రీకాంత్ నివాసం ఎంపీ వద్దిరాజు సందర్శన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం రాత్రి సీపీఎం దివంగత నేత యర్రా శ్రీకాంత్ నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమిళనాడులోని మధురైలో పార్టీ జాతీయ మహాసభలకు హాజరయ్యేందుకు వెళ్లిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాంత్ అకాల మృత్యువుకు లోనైన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఖమ్మం శ్రీనివాస నగర్ ఏస్వీఎం పాఠశాల రోడ్డులో ఉన్న శ్రీకాంత్ ఇంటికి వెళ్లి ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్,ఐద్వా నాయకురాలు సుకన్య, కుమారులు రంజిత్, విఙ్ఞేష్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీకాంత్ సోదరుడు యర్రా రమేష్, కుమారులు రంజిత్, విఙ్ఞేష్ లను ఎంపీ వద్దిరాజు ఓదార్చి మనోధర్యాన్నిచ్చారు, ఆయనతో తనకున్న స్నేహాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే,సీనియర్ జర్నలిస్టులు ఆకుతోట ఆదినారాయణ, రాంనారాయణ, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు సోమ నరేష్, బీఆర్ఎస్ నాయకులు తోట వీరభద్రం, కర్నాటి కృష్ణ తదితరులు శ్రీకాంత్ అకాల మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శ్రీనివాస్ నగర్‌లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మల్లారెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ, తమ పార్టీ మిత్రులతో కలిసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరెన్నో మంచి పనులు చేసి, బీజేపీ పార్టీని ముందంజలో నడిపిస్తామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో మరెన్నో పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.